క్లుప్తంగా

ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ విద్యాబోధన



మాట్లాడుతున్న కళాశాల అధ్యాపకులు

తాంసి: ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నామని తాంసి కళాశాల ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సంతోష్ అన్నారు. అధ్యాపకులతో కలిసి శనివారం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. తలమడుగు మండలంలోని లింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెళ్లారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వ కళాశాలలో అందిస్తున్న వసతులను తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రమణా రెడ్డి, దేవేందర్, మల్లేశ్, అనుపమ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ నిజాయతీ



బాధితుడికి నగదు అందజేస్తున్న సీఐ

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని చిల్కూరిలక్ష్మినగర్‌కు చెందిన సాజీద్ అనే ఆటో డ్రైవర్ నిజాయతీ చాటుకున్నాడు. ఆదిలాబాద్ రూరల్ మండలం లాండసాంగ్వీకి చెందిన మేకల రాములు అనే వ్యక్తి ఆటోలో ప్రయాణించాడు. అతని వద్ద ఉన్న సంచిని ఆటోలో మరిచిపోయి దిగి వెళ్లిపోయాడు. తరువాత గమనించిన ఆటో డ్రైవర్ రూ.6వేల నగదును వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అప్పగించాడు. బాధితుడు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా అప్పటికే అక్కడే ఉన్న ఆటో డ్రైవర్ సీఐ సునీల్‌కుమార్ చేతుల మీదుగా డబ్బులను బాధితుడికి అందజేశారు. ఆటో డ్రైవర్‌ను సీఐ, పోలీసులు అభినందించారు.

పరామర్శ



పరామర్శిస్తున్న తుల శ్రీనివాస్

బోథ్: సొనాల మండలంలోని సాకేర గ్రామ మాజీ సర్పంచ్ ధరావత్ మీరాబాయి, బోథ్ మండలంలోని కుచులపూర్ గ్రామానికి చెందిన కారెం శివన్న ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతి తెలిపారు వెంట మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, చంద్రమోహన్, బోథ్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, స్వామి పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

తాంసి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో డీసీసీబీ చైర్మన్ సమక్షంలో మండలంలోని వడ్డాడి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సంతోష్, నాయకులు శ్రీధర్ రెడ్డి, నారాయణ, హన్మండ్లు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో గేదె మృతిచెందింది. వివరాల్లోకి వెళితే.. కొట్టాల మోహన్‌కు చెందిన గేదె రోజులాగే మేత కోసం వెళ్లగా చేను వద్ద మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తాకి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని రైతు తెలిపాడు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

పరీక్ష కేంద్రం తనిఖీ

ఖానాపూర్: పట్టణంలోని ఏఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని శనివారం స్క్వాడ్ టీం సభ్యులు ఆనందం, రాజన్న తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

భీష్మ ఏకాదశి సంబురాలు



పూజలు చేస్తున్న సభ్యులు

ఖానాపూర్: పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ గంగపుత్ర సంఘభవనంలో శనివారం భీష్మ ఏకాదశి పండుగ సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా భీష్ముడి చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు పరిమి సురేశ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సభ్యులు రమేశ్, రవి, భీమన్న, బోయిలు, లాలు, విలాస్, నర్సయ్య, నవీన్, రమేష్, సాయన్న తదితరులు ఉన్నారు.

విదేశీ కరెన్సీ సేకరణ హాబీ


- 25 దేశాల కరెన్సీ సేకరించిన నాగన్న
- చిన్నతనం నుంచే అలవాటు



కరెన్సీని చూపిస్తున్న నాగన్న



25 దేశాల కరెన్సీ నోట్లు



నాగన్న సేకరించిన నాణేలు

ఉట్నూర్‌రూరల్: ప్రతిఒక్కరికీ ఒక హాబీ ఉంటుంది. కొందరికి సినిమాలు చూడడం, కొందరికి ఆటలాడడం, మరికొందరికి చిన్న చిన్నవి కనిపెటడం అలవాటు. ఇలా చెప్పుకుంటూ అందరికీ ఏదో ఒకటి అలవాటు ఉంటుంది. ఇలాగే మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన ఉస్కెమల్లే నాగన్నకు దేశీ, విదేశీ కరెన్సీ, నాణాల సేకరణ అలవాటుగా మారింది. ఇప్పటి వరకు అతను 25 దేశాలకు చెందిన కరెన్సీ, నాణాలను సేకరించారు. ఓమాన్, సౌదీ ఆరేబియా, భూటన్, బంగ్లదేశ్, ఖత్తర్, ఇరాక్, అస్ట్రేలియా, అమెరికా, అరబ్, శ్రీలంక, మస్కట్, నేపాల్ దేశాల కరెన్సీ నోట్లు, కాణేలను సేకరించానంటున్నాడు. నాగన్న నాల్గో తరగతి చదువుతున్న సమయం నుంచే నాణాల సేకరించడం ఆయనకు ఇష్టం. అప్పటి నుంచి తన స్నేహితులు, అన్నయ్యలు నాణాలను సేకరించడంలో ఆసక్తి ఉందని ఎంతో పోత్సాహించేవారు. నాల్గో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుంటూ.. కొన్ని నాణాలు, కరెన్సీల నోట్లు సేకరించానని ఆయన తెలిపారు. ప్రస్తుతం నాగన్న చిన్న పాన్‌షాప్ నడుపిస్తూ.. షాప్‌కు వచ్చే వారిని కరెన్సీ అడుగుతూ సేకరిస్తున్నానని పేర్కొన్నారు. స్నేహితులు, బంధువులు, తెలిసిన వారి వద్ద నుంచి కరెన్సీ సేకరించానని తెలిపాడు. నాగన్న దగ్గర ప్రస్తుతం 1976 సంవత్సరంలో ముంద్రించబడిన కాయిన్స్ నుంచి 2024 సంవత్సరం వరకు ముద్రించిన నాణేలు ఉన్నాయి.

సేకరించడం ఇష్టం

ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టండ్ సమీపంలో పాన్‌షాప్ నడుపుతున్నాను. నాకు నాల్గో తరగతి నుంచి నాణాలను సేకరించే అలవాటు ఉంది. దీనికి మా అన్నయ్యలు, స్నేహితులు ప్రోత్సహించేవారు. నేను సేకరించిన నాణాలు, కరెన్సీలను భవిష్యత్ తరాలకు చూపించాలని ఉత్సహంతో ఈ హాబీని కొనసాగిస్తున్నాను. – నాగన్న, పాన్‌షాప్ నిర్వాహకుడు

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



కాలినడకన వెళ్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్‌రూరల్: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా (టి) శివారు ప్రాంతంలోని క్రీడ మైదానంలో జోగు భోజమ్మ, ఆశన్నల జ్ఞానకార్థం జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభిచారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జోగు రామన్నను స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గంలో సైతం క్రీడాకారులకు ప్రోత్సాహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యూనుస్ అక్బానీ, మెట్టు ప్రహ్లాద్, పవన్ నాయక్, ఇజ్జగిరి అశోక్ పాల్గొన్నారు.

రాములగుట్ట ఆలయాభివృద్ధికి కృషి

తాంసి: రాములగుట్ట శ్రీరాముడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని పాలోడి శివారులో ఉన్న రాములగుట్ట జాతర శనివారం నుంచి ప్రారంభం కాగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. విడతాల వారీగా నిధులు కేటాయించి పనులు చేపడుతామన్నారు. వచ్చే ఏడాది లోపు షెడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు నాగారెడ్డి, గ్రామస్తులు శంకర్, ఆశన్న, రమణ, వినోద్ రెడ్డి, కృష్ణ, గోవర్ధన్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన సొనాల వాసులు

బోథ్: సొనాల మండల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు సొనాల మండల వాసులు శనివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారం వల్ల సొనాల మండలాన్ని సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, సుధీర్ రెడ్డి, చిన్నయ్య, అభిలష్, సోమన్న, హరీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బోథ్: నేరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసంలో సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. కలిసికట్టుగా సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. సంఘం అభివృద్ధికి సహకరిస్తానన్నారు. బోథ్ మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుక రాజు, మునేశ్వర్ సోమన్న, సురేందర్, ఉషన్న, సింగరి లక్ష్మణ్‌రావు, అమృత్ రావు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సోయం బాపురావ్

బజార్‌హత్నూర్: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మాజీ ఎంపీ సోయం బాపురావ్ అన్నారు. శనివారం మండలంలోని చింతలసాంగ్వీ గ్రామంలో ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీలు మల్లేపూల నర్సయ్య, మునేశ్వర్ నారాయణ, మాజీ ఎంపీటీసీ విజయ సుంగన్న, గ్రామ పటేల్ భీంరావ్, సిడం సుభాష్, జల్కే పాండురంగ్, శివుడు, శేఖర్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పరామర్శ

ఇచ్చోడ: ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్ కుటుంబాన్ని శనివారం మాజీ ఎంపీ సోయం బాపురావ్ పరామర్శించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి మృతికి గత కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నారాయన్‌రెడ్డి, కుంర కోటేశ్వర్, మాధవ్ పటేల్, జాలైజాకు, బత్తుల అశోక్, అక్కిపెల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

తలమడుగు: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని మాజీ ఎంపీ సోయం బాపురావ్ అన్నారు. శనివారం మండలంలోని ఝరి, పునగుడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తుందన్నారు. రైతులకు, రైతు కూలీలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, నిరుద్యోగులకు, మహిళలకు, ప్రజాప్రభుత్వంలో పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉండి కనీసం వార్షిక సంవత్సరంలో 20 పని దినాలు పనిచేసిన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు



మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు



టపాసులు కాల్చుతున్న నాయకులు



మిఠాయిలు తినిపిస్తున్న నాయకులు

తాంసి: ఢిల్లీలో బీజేపీ భారీ విజయం సాధించడంతో బీజేపీ శ్రేణులు శనివారం సంబురాలు జరుపుకున్నారు. అర్లి(టి)లో మండల అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. రానున్న రోజుల్లో తెలంగాణలో సైతం బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు లస్మన్న,రాజు, ఓమేశ్, రమేశ్, దేవన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా బోథ్, సొనాల మండల కేంద్రాల్లో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చారు. దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ మెంబర్ జీవి రమణ గారు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బీజేపీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బోథ్ మండల అధ్యక్షులు బోరే రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, పిడుగు అశోక్ రెడ్డి, శేకన్న, జుగాదిరావ్, జక్కుల వెంకటేశ్, శివ, విజయ్, దత్తాత్రేయ, రోహిత్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. జాతీయ రహదారిపై టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంద్రశేఖర్, మాజీ అధ్యక్షుడు దత్తా నిక్కమ్, బోనిగిరివార్ గణేష్, రామెల్లి మోరేశ్వర్, ఠాక్రే సందీప్, రాకేశ్, నవీన్, రాము, జీవన్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు దేశ ప్రజలు బీజేపీ పాలనకు మద్దతు పలకడానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండేరి రమేశ్, జగ్జీవన్, బాలాజీ, సతీశ్, శేషరావు, వెంకటేశ్, లింగాగౌడ్, రాజేశ్వర్, దేవిదాస్, కందుకూరి రమేశ్, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో శనివారం నాయకులు సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, ఆర్క ఖమ్ము, ఆడావ్ చంపత్‌రావ్, మారుతి దేవ్ పూజే, ముండే రాజేశ్వర్, భీంరావ్, దిలీప్ మోరే, నిధ్యాన్‌సింగ్, మెస్రం తుకారం, కనక హనుమంత్ రావ్ పాల్గొన్నారు.

బాబా ఆశయాలను భావితరాలకు అందిద్దాం



నివాళులర్పిస్తున్న ఆదివాసీ పెద్దలు

ఇంద్రవెల్లి: శ్రీశ్రీ సంత్ సద్గురు పూలాజీ బాబా ఆశయాలను భావితరాలకు అందిద్దామని పట్నాపూర్ పూలాజీ బాబా సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్ అన్నారు. శనివారం మండలంలోని హర్కపూర్‌అంద్‌గూడ గ్రామంలోని పూలాజీబాబా ధ్యాన్ మందిర్ 18వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతిఒక్కరూ పూలాజీబాబా చూపిన మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుడే కైలాస్, హర్కపూర్ ధ్యాన్ మందిర్ సంస్థాన్ అధ్యక్షుడు పాంద్రే నారాయణ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మించడం అభినందనీయం



పూజలు చేస్తున్న లోక భూమారెడ్డి

తలమడుగు: ఆదివాసీ గిరిజన గ్రామంలో నూతనంగా శివాలయం అన్నిహంగులతో నిర్మించడం అభినందనీయమని మాజీ విజయ డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి అన్నారు. శనివారం మండలంలో నందిగామ గ్రామంలో నూతన నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నందిగామలో అతి ప్రాచీనమైన చిన్న ఆలయం ఉన్నప్పటికీ సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడ్డారన్నారు. బరంపూర్ గ్రామానికి చెందిన, సహకార సంఘ చైర్మన్ దామోదర్ రెడ్డి ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ దామోదర్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణాలు వెంటనే మంజూరు చేయాలి

ఎదులాపురం: 2021–22లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మాట్లాడారు. రుణం కోసం 234 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో ముగ్గురికి ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ అభివృద్ధి చెందకుండా కుట్రలు చేసిందని ఎస్సీ కార్పొరేషన్ నిధులను వేరే పథకాలకు వాడుకొందన్నారు. ఇప్పుడున్న ప్రజాపాలన ప్రభుత్వం దృష్టి సారించి రుణాలు మంజూరు చేయాలన్నారు.

'కబ్జాలపై ఉన్న శ్రద్ధ సంక్షేమంపై లేదు'



మాట్లాడుతున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు కబ్జాలపై ఉన్న శ్రద్ధ సంక్షేమంపై లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి విస్మరించి భూ కబ్జాలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారానికే ప్రాధాన్యతనివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యచరణపై చర్చించారు. ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రౌతు మనోహర్, నారాయణ, యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, జగదీష్, గోవర్ధన్, చందాల రాజన్న, ప్రమోద్ రెడ్డి, సతీష్ పవర్ పాల్గొన్నారు.

స్తంభం ఉంచారు.. ఫ్లెక్సీ తొలగించారు



విద్యుత్ స్తంభానికి ఉన్న ఫ్లెక్సీని తొలగించారు

ఇచ్చోడ: ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం శీర్షికన సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారుల స్తంభాన్ని తొలగించే చర్యలు తీసుకోలేదు. కానీ శనివారం రెవెన్యూ అధికారులు స్పందించి స్తంభానికి ఉన్న ఎమ్మెల్సీ ప్రచార ఫ్లెక్సీని తొలగించారు. రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ స్తంభానికి ఉన్న ఫ్లెక్సీని తొలగించారు.

డైరీ ఆవిష్కరణ

కైలాస్‌నగర్: సహకార శాఖ ఉద్యోగుల సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీలను జిల్లా సహకార అధికారి బి.మోహన్ ఆవిష్కరించారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని సహకార శాఖ కార్యాలయంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.అశోక్‌తో విడుదల చేశారు. కార్యక్రమంలో సహకార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.నవీన్ కుమార్, సెక్రటరీ విక్రాంత్, చిట్ల గంగాధర్, ఆత్మారాం, శారద, సంతోష్, సంజయ్, రజినీకాంత్ పాల్గొన్నారు.

కళోత్సవ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఎదులాపురం: తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్మల్ జిల్లా అంబేద్కర్ భవన్‌లో కళోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారుల కమిటీ బాధ్యులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో శనివారం సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించారు. 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు, కార్యక్రమంలో భాగంగా కళా ఉత్సవ అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. 11న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సమ్మేళనం కొనసాగుతుందన్నారు. భక్తిగీతాలు, కూచిపూడి, భరతనాట్యం, కోలాటబృందం, ఒగ్గు, డోలు, గుస్సాడీ నృత్యం, డప్పుల బృందం, ఫోక్, ఆర్కెస్ట్రా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని, జిల్లాలోని కవులు, కళాకారులు పాల్గొని విజయంతం చేయాలన్నారు. ఇందులో కమిటీ బాధ్యులు అశోక్, దత్తు, లక్ష్మణ్, దుర్గ, రోజ, విలాస్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

'నిధుల కేటాయింపులో అన్యాయం'



మాట్లాడుతున్న ఆత్రం తనుశ్

ఉట్నూర్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సాధారణ ప్రజలతో పాటు ఆదివాసీలకు సరైన నిధులు కేటాయించకుండా బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం తనుశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖమంత్రి బడ్జెట్ ప్రసంగంలో అసలు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ గురించి ప్రస్తావన లేకపోవడం ఆదివాసీల పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యపు వైఖరిని తెలుపుతుందన్నారు. గిరిజన యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. ఈనెల 10న తెలంగాణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి ఆదివాసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రూప్‌దేవ్, భీంరావు, శంకర్, యోగేశ్, భొజ్జు, రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న రూపేష్ రెడ్డి

కైలాస్‌నగర్: మాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహా సమ్మేళన కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం ప్రకటించారు. శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులేను కలిసి నగదు అందజేశారు. మాలీ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో మాలీ సంఘం బేల మండల అధ్యక్షుడు మురళి నాగోసే, మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్, కిషన్ పాల్గొన్నారు.